# "దీపావళి"

రచన :
బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

చేతిలోవున్న పుస్తకం చేతిలోనే వుంది. మనస్సుమాత్రం గుఱ్ఱంలా పరుగెడుతోంది. ఆ వెన్నెల్లో మల్లెపువ్వులవాసన తెరల తెరలగా కొడుతోంది. మా శారద వాయిల్ చీరెకట్టి, తెల్లజాకెట్టు తొడిగి నల్లటి జడకు యెర్రటిరిబ్బను ముడివేసుకొంటూ, మెల్లి మెల్లిగా అడుగులు వేసుకుంటూ అప్సరసలా వచ్చింది.

''ఏమండీ, రేపు దీపావళి'' అంది. ఆ కిన్నెరస్వరానికి ప్రేలాడే లోలక్కులు తాళంవేశాయి. ఆ మాటల్లో మాధుర్యం, చూపుల్లో లావణ్యంచూస్తూ అవ్యక్త మధురభావాల్లో తేలిపోయాను. గడచిన నా జీవితపు స్వర్ణ సంపుటంలో ఒక్కొక్క బంగారుపుట నాకు జ్ఞప్తికివచ్చింది. మేమిద్దరము అచ్చట్లు, ముచ్చట్లు చెప్పుకుంటూ చిలిపి చిలిపిగా చిలకా గోరింకల్లాగ వయసు కులుకులతో, వలపు చురుకులతో మచ్చలేని మమకారంతో, వాళ్లు తెలియని వూహాల్తో ప్రపంచకాన్ని మరచి చల్లగా గడపినరోజులు జ్ఞాపకానికొచ్చాయి. నా యవ్వన మధుర ఘట్టంలో ఒక్కొక్కరోజు ఒక్కొక్క అల్లసానివారి అల్లిక జిగిబిగి ప్రబంధకావ్యము, ఒక్కొక్క పింగళివారి కళాపూర్ణోదయము, ఒక్కొక్క కాళిదాసు రసైకనాటకం...

"ఏమండోయ్ కవిగారు, భావ ప్రపంచంలోబడి, ఒళ్లుమరచారుగాబోలు" అంటూ నా వీపుమీద తట్టింది మా శారద. నేను మళ్ళీ జాగ్రదావస్థకు వచ్చాను.

''రేపు దీపాళి మరచిపోయారా.''

చచ్చాం! రేపు ఒక పాతిక రూపాయలు కర్చుగాబోలు.

''ఏమండీ, చీరే తెచ్చారు కారు గదూ?''

''దీపావళికి క్రొత్తచీరెకూడా వుండాలేమి?''

''బాగుండదండీ, పండుగపూట కొత్త లేకపోతే యెలాగు? పోనీ నా చీరె సంగతి యెలావున్నా పిల్లలకి బట్టలేనా కుట్టిస్తారా?''

''ప్రతీ పండుగకి బట్టలే, యీ గుంట వెధవలంధరికీ కుట్టించుకొచ్చేసరికి ఒక పాతిక రూపాయలవుతాయనుకుంటాను.''

''మహా బాగుందండి, రోజూ కుట్టిస్తామేమిటి? ఎప్పుడో పండుగు కేకద."

''ఎప్పుడో యేమిటి, యెప్పుడూ వస్తునే వుంటాయి యీ పండుగులు. మొన్ననే కదా దసరా వెళ్లింది.'?

''మరెలాగండీ. పోనీ రేపు అల్లుడొస్తాడు, అతనికేనా ఒక పంచలచాపు కొనాలా.''

"అల్లుడికెందుకు. వందరూపాయలు తెచ్చుకుంటున్నాడు.''

"బాగుండంటీ, మీరు మరీని; పండుగుకి పిలిచినతరువాత ఒక చాపైనా పెట్టొద్దా?"

"ఏడిసినట్టున్నాయి, వెధవ ఆచారాలు."

"మీరు చిన్నప్పుడు పుచ్చుకోలేదు కాబోలు పంచెల చాపులు, పండుగ కట్నాలున్నూ. మానాన్న యెప్పుడూ చిల్తారు చాపులే పెట్టేవాడు. అప్పటి మీ అలకలు మీ కోరికలు జ్ఞాపకం తెచ్చుకోండి."

"చాల్లే మీనాన్న మహా పెట్టేశాడు."

"పెట్టలేదేమిటి పాపం, పంచపెడితే అంచుబాగులేదనీ, చాపుపెడితే నేత బాగులేదని త్రిప్పేశేవారు."

"మీనాన్న పెట్టినా పెట్టగలడు. చాలా డబ్బున్నవాడు. నేను పెట్టలేను సుమా."

"అందుకే, యేదో పదిరూపాయల పంచెలచాపు పెడతాము. అల్లుడికిమాత్రం తెలీదేమిటి మనం పిల్లలవాళ్ళమని."

"ఏమిటో యీ వెధవపండుగులన్నీ డబ్బుదండుగ." నిజంగా నాకు పండుగులంటే భయం పట్టుకుంది. నాకిచ్చే అరవై రూపాయల జీతం ఒక పండుగ ఖర్చుకి రాదు. గవర్నమెంటువారు వార్ యెలవన్సులు, కరువు బత్యాలు యిచ్చినట్లు పండుగ యెలవన్సులు కూడాయిస్తే బాగుండును.

వైద్యరత్న.
పండిత.డి.గోపాలాచార్యులవారి.
జీవామృతము
కండపుష్టికి,
వీర్యవృద్ధికి,
జవసత్వములకు
ప్రసిద్ధిగాంచిన
వాజీకరరసాయనము.
ఆయుర్వేదాశ్రమము., మద్రాసు.

"దీపావళికి పిల్లలకి పటాకీలు ఒక నాలుగైదు రూపాలకైనా కొంటేగాని చాలవు."

"అల్లుడు కొని తెస్తాడనుకొంటాను."

"ఛీ, మీరు మరీని. ఎలాగా పాతిక ముప్ఫై రూపాయలు ఖర్చు అవుతుంది. అందులో కక్కుర్తి యేమిటి?"

"ఏమిటో, యెందుకొచ్చిన పండుగ లివి." నాకు నిజంగా మతిపోయినట్లయింది.

"ఎప్పుడూ యేడుపులతోటి, మొట్టుల తోటివుండే మనవాళ్ళంతా యీ పండుగుల కేనా సరదాగా వుత్సాహంగా వుంటారు గదా అని పెట్టేరు పెద్దలు" అంది మా శారద.

ఈ ఆర్గ్యుమెంటుకూడా కొంతవరకు బాగుంది. కాని నా సంగతియేమిటి? రేపు ఒక పాతిక రూపాయల ఖర్చు. ఏమిటో యీ దీపావళికి. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగు తూన్న దీపావళి చాలదుకాబోలు. కాని ఆ దీపావళి మానవజాతి నాశనానికి వినియోగ పడుతూంది- ఈ దీపావళి పండుగ మానవ జాతిలో ఉత్సాహాన్ని ఆనందాన్ని కలిగి స్తుంది- మా ఇద్దరిమధ్య "సర్" మని సిసిం ద్రీ ఒకటి పడింది.

" అమ్మయ్యో " అని మా శారద త్రుళ్లి పడింది.

"ఏమిటది" గాభరాగా అడిగాను.

చేతిలో సిసింద్రీల కట్ట పట్టుకొని "అమ్మా, మేము పటాస్ కాయిలతో జపాను వాడిని చంపేస్తామే" అంటూ వచ్చీరాని మాటలతో వచ్చాడు మా చిట్టిగాడు.

మా ఆవిడ నవ్వుతూ చిట్టిగాడిని ఎత్తు కుంది. చిట్టిగాడి బట్టలన్నీ గంధకం వాసన వేస్తున్నాయి. ఎక్కడో శబ్దమయేసరికి, చిట్టిగాడు వాళ్ళమ్మవడిలోంచి గెంతి పారిపో యాడు. వాడి ఆనందం చూసేసరికి నా హృదయం పొంగింది. విశ్వంలో ఉన్న ఆనందమంతా అక్కడే ఉంది కాబోలు. వెన్నెలకంటె తెల్లగా నీళ్ళకంటె నిర్మలంగా ఉన్న అశైశవము, సముద్రముకంటె లోతు గాఉండే ఆ లేతహృదయాలు ప్రేమతత్వాన్ని బోధిస్తున్నాయి.

చల్లటి పిల్లవాయువులు కమ్మటి మల్లె వాసల్ని మోసుకొస్తున్నాయి. చందమామ వెండికిరణాలవినిర్మల పండువెన్నెల మహా సముద్రతరంగాలలో, నాహృదయమొక తరం గమై పొంగిపోయింది. మా చిట్టిగాడు వద లిన సిసింద్రీలు చాలా మీదికిపోతున్నాయి. "రేపు దీపావళినాటి ఒక్కొక్క దీపం జీవి తంలో అలముకొన్న నిరాశ నిరుత్సాహ, చీకట్లని పటాపంచలుచేసే ఒక్కొక్క జీవన జ్యోతి" అన్నాను మాచిట్టిగాడి సిసింద్రీల వేపు చూస్తూ.

"ఇవాళా, రేపూ, వాళ్లదే సరదా అంతా" అంది మా శారద.

"మనది కూడాను" అంటూ మా సారద చెయ్యి పట్టుకున్నాను.

జడలో సంపెంగలు వాసనకొట్టేయి. చీరెంతా గంధకం వాసనవేసింది. చిట్టిగాడి నెత్తుకుందికదా.